క్లుప్తంగా

సీతక్కకు సత్కారం



నర్సంపేట: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో ములుగు క్యాంపు కార్యాలయంలో శనివారం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సాంబయ్య మాట్లాడారు. సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పదవి చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బడుగులకు అండగా నిలవాలని సీతక్కను కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క భిక్షపతి, రాష్ట్ర నాయకుడు జమ్మల నాగరాజు, యూత్ నాయకులు రంజిత్, గణేశ్, నరేశ్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా



సంగెం: బీఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని మొండ్రాయి బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అనుముల ప్రతాప్‌ను అతడి తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందిన క్రమంలో ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. తొలుత లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పల్లారుగూడలోని మహరాజ్ తండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బానోత్ ధర్మా నాయక్ తండ్రి మంగ్యానాయక్ మృతి చెందగా ఆయన మృతదేహానికి ధర్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, నాయకులు కొనకటి మొగిలి, కడ్దూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నెక్కొండ: మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు రాజు ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయాలపాలు కాగా ఆయన్ను అతడి ఇంటి వద్ద టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల. పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య, నాయకులు మాదాటి శ్రీనివాస్, రాచకొండ రఘు, కక్కెర్ల యాకయ్య, బత్తిని స్వామి, గడ్డం సతీశ్, బూరగాని కొమురయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు



పర్వతగిరి: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాల్లె భాస్కర్ శనివారం తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆయన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడగా తలకు గాయాలయ్యాయి. కాలు విరిగింది. భాస్కర్‌ను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని గీత కార్మికులు, బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.

నివాళి

ఖానాపురం: మండలంలోని నాజీతండాకు చెందిన జేత్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ ప్రకాశ్, మాజీ చైర్మన్ శ్రీనివాస్ బాధత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలకిషన్, నాయకులు వెంకన్న, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన సద్దాం పాషా అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని కూడా ఎంపీపీ ప్రకాశ్‌రావు పరామర్శించారు.

బాధిత కుటుంబానికి రూ.10 వేల సాయం

గీసుకొండ: మండలంలోని కోనాయమాకుల గ్రామానికి చెందిన బొంత ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సిరిసె శ్రీకాంత్ శనివారం రూ.10 వేల సాయం అందించారు. తొలుత ఎల్లయ్య కుటుంబాన్ని శ్రీకాంత్ పరామర్శించారు. ఎల్లయ్య మృతి బాధాకరమని తెలిపారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాపోలు సృజన్, అజహర్, వజ్ర విజయ్, తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమం' నిరంతర ప్రక్రియ



నర్సంపేట: దరఖాస్తు స్వీకరిస్తున్న సాంబయ్య



సంగెం: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



చెన్నారావుపేట : పాటలతో వివరిస్తున్న కళాకారులు



నల్లబెల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయ్‌కుమార్



నెక్కొండ: మాట్లాడుతున్న సర్పంచ్ యమునారెడ్డి

● మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య

నర్సంపేట: అర్హులకు సంక్షేమ పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రకియగా కొనసాగిస్తుందని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తెలిపారు. పట్టణంలోని 24వ వార్డులో శనివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల ముగింపు సభకు ఆయన హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులందరికీ అందించడానికి ముగింపు గడువు లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. అన్ని వార్డుల్లోనూ సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని, అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని నల్లబెల్లి, గుండ్లపహాడ్, బుచ్చిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లబెల్లిలో ఎంపీడీఓ విజయ్‌కుమార్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రజలకు ఏమైనా సమస్యలుంటే అధికారులను నేరుగా సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్, ఎంపీఓ కూచన ప్రకాశ్, సర్పంచ్‌లు నానబోయిన రాజారాం, కదురు కట్టయ్య, నూనవత్ వెంకన్న, ఎంపీటీసీ జన్ను జయరావు, పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్, వేణుమాధవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని తిమ్మరాయినిపహాడ్, చెన్నారావుపేట, ఎల్లాయగూడెం గ్రామాల్లో సభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. చెన్నారావుపేటలో తెలంగాణ సాంస్కృతిక సారథి నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై కళాకారులు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీధర్‌రాజు, కళాకారులు తాళ్ల సునీల్, యోచన, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ: మండలంలోని పెద్దకొర్పోలు, నెక్కొండలో ఏర్పాటు చేసిన సభల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఉద్యమకారులు శాడ అనిత, కొణిజేటి భిక్షపతి, ఈదునూరి వెంకటేశ్వర్లు, మహ్మద్ అఫ్జల్ పాషా, ఈదునూరి రమేశ్, తాటిపెల్లి ప్రదీప్, మహ్మద్ యాకుబ్‌పాషా, మహ్మద్ రహీంపాషా, తదితరులు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా నెక్కొండ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయనుందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, విద్యుత్ శాఖ ఏఈ చిరంజీవి, మార్కెట్ కమిటీ కార్యదర్శి కృష్ణమీనన్, ఈఓ సదానందం, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెం: మండలంలోని మొండ్రాయి, నల్లబెల్లి, తీగరాజుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సభలు నిర్వహించారు. మండలంలో మొత్తం 18,179 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. మొండ్రాయిని మండలంగా చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీలు కొనకటి రాణి మొగిలి, ఎంపీఓ కొమురయ్య, ఏఓ యాకయ్య, యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం, కక్కెర్ల వీరస్వామి, మడత కేశవులు,రాములు, ఇజ్జగిరి రాజేశ్, అనుముల కుమారస్వామి, పరికి యాకయ్య, శోభన్, చాతల్ల అంజి, తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు పాటిస్తే లాభాలు

● 'ఏరువాక' కో–ఆర్డినేటర్ దిలీప్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ దిలీప్‌కుమార్

గీసుకొండ: రైతులు కంది పంట సాగులో మెళకువలు పాటిస్తే అధిక లాభాలు సాధించవచ్చని వరంగల్ ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని ధర్మారం గ్రామంలో కంది పంట సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమంతోపాటు క్షేత్ర దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. అఖిల భారత సమన్వయ పరిశోధన పథకం–కంది, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సంయుక్త ఆధ్వర్యంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు కంది పంట సాగుపై శిక్షణలో భాగంగా అవగాహన కల్పించారు. లిగించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడారు. కంది సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అవగాహనతో కంది సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కంది సాగును గణనీయంగా పెంచుకుని ఆర్థికంగా బలపడాలని సూచించారు. అపరాల విభాగ శాస్త్రవేత్త డాక్టర్ సంధ్యా కిశోర్ మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి మేలైన డబ్ల్యుఆర్‌జీఈ–97, 93, డబ్ల్యుఆర్‌జీ–255 లాంటి రకాలు ఎండు తెగులును తట్టుకుంటాయని తెలిపారు. అలాంటి వాటిని అధిక విస్తీర్ణంలో సాగు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆగ్రానమీ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.మధు, శాస్త్రవేత్త డి.వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి సాయంతో అభివృద్ధి

● ఆర్చ్, బస్‌షెల్టర్ నిర్మాణాలకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ మల్లారెడ్డి

గీసుకొండ: మండలంలోని మనుగొండకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి సాయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ గోనె మల్లారెడ్డి తెలిపారు. బాలకిశోర్‌రెడ్డి అందించిన రూ.15 లక్షల సాయంతో గంగదేవిపల్లి ప్రవేశం వద్ద చేపట్టిన ఆర్చ్ నిర్మాణ పనులను సర్పంచ్ మల్లారెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం వరంగల్‌కు చెందిన వెంకటేశ్వర ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ అటల్ కుమార్ అందించిన రూ.4 లక్షల సాయంతో వరంగల్–నర్సంపేట రహదారి వద్ద బస్ షెల్టర్ నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ నేత బాలకిశోర్‌రెడ్డి రూ.15 లక్షలు, వెంకటేశ్వర ఆస్పత్రి నిర్వాహకుడు అటల్ రూ.4 లక్షలు సాయం అందించారని చెప్పారు. తొలుత ఊకల్ నాగేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు పూజలు నిర్వహించగా సర్పంచ్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లం మర్రెడ్డి, దుగ్గింపూడి రాయపురెడ్డి, కొమ్ము శ్రీకాంత్, మాదాసి రాంబాబు, చాపర్తి కనకయ్య, చేరాలు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ తిరుమల్

● ఏసీపీ తిరుమల్

నర్సంపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని స్థానిక ఏసీపీ తిరుమల్ ఆకాంక్షించారు. పట్టణంలోని డఫోడిల్స్ స్కూల్‌లో విద్యార్థులతో ఆవు పేడతో తయారు చేసిన వస్తువుల ఎగ్జిబిషన్‌ను శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఆవు పేడతో వస్తువులు తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. అనంతరం స్కూల్ చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వస్తువుల విక్రయం ద్వారా వచ్చిన డబ్బును అనాథ్రాశమానికి, వృద్ధాశ్రమానిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐలు ఎస్.రవికుమార్, హతీరాం, కిషన్, ఎస్సైలు ఎస్.రవి, మాధవ్, పాఠశాల హెచ్‌ఆర్‌డీ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్‌కు బాటలు

● 'ఐఎన్‌ఎఫ్‌ఓఆర్' డైరెక్టర్ సాయికుమార్



స్టేజీని ప్రారంభిస్తున్న డైరెక్టర్ సాయికుమార్

పర్వతగిరి: విద్యతోనే బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని ఐఎన్‌ఎఫ్‌ఓఆర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ డైరెక్టర్ వివి.సాయికుమార్ స్పష్టం చేశారు. మండలంలోని రోళ్లకల్ గ్రామంలోని ఆర్‌డీఎఫ్ కళాశాలను కంపెనీ పీఎం కిరణ్ అడ్డాల, ఓటీఎం నేహాతో కలిసి శనివారం సాయికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు అందించిన నిధులతో చేపట్టిన నూతన స్టేజీ, టాయిలెట్ బ్లాక్‌లను డైరెక్టర్ సాయికుమార్ ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడారు. క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించి పాఠశాల, తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అశోకచారి, హెచ్‌ఎంలు బాషబోయిన రాములు, మహేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శర్మ

గూడూరు: కర్తవ్య దీక్షతో విద్యాబోధన అందిస్తూ విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించాలని ప్యానెల్ టీం ప్రతినిధి డీసీఎస్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శనివారం ప్యానెల్ టీం తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలు, విద్యాబోధన, పలు అంశాలను పరిశీలించాడు. విద్యార్థులతో విద్యాబోధన పనితీరుపై అడిగి తెలుసుకున్నాడు. రానున్న పరీక్షలలో ప్రతీ ఒక్కరు పదికి పదిశాతం మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ టీం ప్రతనిధులు, విషయ నిపుణులు రవి, హీరాసింగ్, అనురాధ, రమణ, పాపయ్య, హరినాథం, హెచ్‌డబ్ల్యూఓ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

కొత్తగూడ: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ నీలోఫర్ అజ్మీ శనివారం తనిఖీ చేశారు. పౌష్టికాహారం అందుతుందా లేదా తెలుసుకున్నారు. చిన్న గుడ్లు వస్తే తిరిగి పంపించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఎలాంటి తప్పులు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆమె వెంట సూపర్‌వైజర్ రామలక్ష్మి పాల్గొన్నారు.

దంత పరిశుభ్రతతో ఆరోగ్యం

గూడూరు: దంత పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ భరత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం దంత వైద్యుడు భరత్‌రెడ్డి దంత వైద్యశిబిరం నిర్వహించాడు. విద్యార్థినులకు ఉచితంగా టూత్‌పేస్ట్, బ్రష్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

అధిక ధరలను నియంత్రించాలి

గూడూరు: కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని ఎంసీపీఐ (యూ) జిల్లా ఇన్‌చార్జ్ గోనె కుమారస్వామి విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వెంటనే ధరలను నియంత్రించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, ఉపేందర్ యాదవ్, నర్సింహారెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: మలమహానాడు పట్టణ, మండల అధ్యక్షలను శనివారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొడిశాల నవీన్ అధ్యక్షతన జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా అనపర్తి నాగేష్, పట్టణ అధ్యక్షుడిగా అనిల్ ఎన్నికయ్యారు.

ఆత్మహత్యాయత్నం

తొర్రూరు రూరల్: ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బోదపెల్లి శ్రీకాంత్(32) అనే వ్యక్తికి భార్య పావనితోపాటు కుమారుడు ఉన్నాడు. ఈక్రమంలో శ్రీకాంత్ తరుచూ మద్యం తాగుతుండడంతో భార్య వదిలేసి పుట్టింటికి వెళ్లింది. మద్యం మత్తులో ఒంటిపై కిరోసిన్ పోసుకోని నిప్పు పెట్టుకున్నాడు. కాగా శరీరమంతా కాలిపోవడంతో వెంటనే వరంగల్ ఎంజీఎంకి తరలించి వైద్యం అందిస్తున్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

తొర్రూరు: గురులాల్లో చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మండలానికి చెందిన గ్రామీణ వైద్యుడు మంగళంపల్లి ప్రకాశ్ అన్నాడు. శనివారం పలువురు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశాడు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఇంటింటికీ శ్రీరాముని అక్షింతల పంపిణీ



నర్సంపేట : మంగళహారతి పడుతున్న మహిళ



నెక్కొండ: అక్షింతలతో వస్తున్న భక్తులు



చెన్నారావుపేటలో..



వర్ధన్నపేట: అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

నర్సంపేట: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలోని రామమందిరంలో పూజించిన అక్షింతలను పట్టణంలోని 4వ వార్డు పరిధిలోని సర్వాపురంలో శ్రీరామ భక్తులు శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత శ్రీరాముడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశం బిందెలతో వచ్చిన భక్తులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ బిందెలతో నీటిని ఆరబోశారు. కార్యక్రమంలో శ్రీరామ భక్తులు శీలం సత్యనారాయణ, వీరన్నగౌడ్, ఎల్లాగౌడ్, కందికొండ మల్లయ్య, కూచన రవి, రాజు, కందికొండ శ్రీను, సామల ప్రవీణ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని ఖాదర్‌పేటలో అక్షింతలను హనుమాన్ ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూస సుదర్శన్ పటేల్, దామరుప్పుల శేఖర్, కూస రవికుమార్, ఎలుగాల మల్లయ్య, నల్ల అశోక్, రాజు, బుచ్చిరెడ్డి, నవీన్, రవి, తదితరులు ఉన్నారు.


నెక్కొండ: మండలంలోని అలంకానిపేటలో అక్షింతలను, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి, స్థానిక రామాలయ అర్చకుడు తరనికంటి శ్రీనివాస శర్మ, ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, ఎంపీటీసీ కర్నాారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండలంలోని కట్ర్యాలలో అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న ఇళ్లలో పూజించాలని కోరారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

గీసుకొండ: మండలంలోని రౌడీషీటర్లకు ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని, గొడవలకు పాల్పడవద్దని సూచించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యల తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.

వివాహిత అదృశ్యం



సుభద్ర (ఫైల్)

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన దేవులపల్లి సుభద్ర భర్తతో గొడవపడి శనివారం ఇంటి నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో కుటుంబ సభ్యులు వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు. ఈ మేరకు ఆమె భర్త రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ విలేకరులకు తెలిపారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'

ఖానాపురం: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోడెం ఎల్లాగౌడ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

మద్దిమేడారంలో కాంగ్రెస్ నాయకుల పూజలు



అధికారులతో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నల్లబెల్లి: మండలంలోని మద్దిమేడారం సమ్మక్క–సారలమ్మలకు అధికారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, నాయకులు శనివారం పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎస్సై నైనాల నగేశ్‌లతో తిరుపతిరెడ్డి చర్చించారు. జాతర నిర్వహణకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోత్ రమేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, మాలోత్ చరణ్ సింగ్, నాయకులు ఆంగోత్ పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, ఇతరులు

నల్లబెల్లి: పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ కూచన ప్రకాశ్ శనివారం ఆవిష్కరించారు. ఆయన వారు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు నక్కిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పోలోజు భిక్షపతి, గొని చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కందకట్ల నాగరాజు, లాక్యా, మండల అసోసియేట్ అధ్యక్షుడు శనిగరం శ్రీనివాస్, కార్యదర్శి బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి

కొత్తగూడ: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. ఎనిమిది నెలలుగా వేతనాలు లేక గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నరేందర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సేవా స్ఫూర్తి అవార్డు



అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ కన్నె రాజు

ఖానాపురం: మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కానిస్టేబల్ కన్నె రాజు సేవా స్ఫూర్తి అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన వీయస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న క్రమంలో రాజును అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా రాజును పలువురు అభినందించారు.